Read India
An Imprint of Pratham Books

# పడవ షికారు



జయశ్రీ దేశ్‌పాండే
మోనప్ప

RGF Pratham
SERIES

Original Story (*Kannada*) Doni Vihara by Jayashree Deshpande
© Rajiv Gandhi Foundation – Pratham Books, 2005

First Telugu Edition: 2010

Illustrations & Design: Monappa
Telugu Translation: Ambika Ananth

ISBN : 81-8263-728-7

Registered Office:
PRATHAM BOOKS
633-634, 4th "C" Main, 6th 'B' Cross, OMBR Layout,
Banaswadi, Bangalore 560 043
✆ +91 80 25420925

Regional Office: New Delhi ✆ +91 11 41042483

Typesetting and Layout by: Pratham Books, Bangalore


Printed by: xxxxxxxx

Published by:
Pratham Books
www.prathambooks.org

Some rights reserved. This book is CC-BY-3.0 licensed.
Full terms of use and attribution available at:
http://www.prathambooks.org/cc

# పడవ షికారు

కథ : జయశ్రీ దేశ్‌పాండే
బొమ్మలు : మోనప్ప
తెలుగు అనువాదం : అంబికా అనంత్



ఈ పుస్తకం నాది

_______________


_______________

_______________

నగరంలో నివసించే రాజు ప్రతి వేసవికాలం బడికి సెలవులు ఇచ్చినప్పుడు నేరుగా ఊళ్ళోని తాతయ్య ఇంటికి వెళ్తూ ఉంటాడు. నదీ తీరంలో గడ్డిమీద తాతయ్య, బామ్మలతో షికారుకి వెళ్ళడం అక్కడ అతను ఇష్టపడే పనుల్లో ఒకటి.




ఊళ్ళోని నది ఎప్పుడూ స్వచ్ఛమైన నీటితో చల్లగా ఉంటుంది. దాని తీరాలు రెండూ లేత పసుపురంగు ఇసుకలో, ఏపుగా పెరిగిన పచ్చని చెట్లతో, మధ్య మధ్య పెద్దపెద్ద బండలతో ఉంటాయి. కొన్నిచోట్ల, నదిలోకి దిగేందుకు వీలుగా మెట్లు ఉంటాయి! చెట్లు పూలతో నిండి ఉన్నప్పుడు ఎంతో అందంగా ఉండి, కన్నుల విందు చేస్తాయి.




ఒక రోజున బామ్మ "ఈ సాయంత్రం మనం నది ఒడ్డుకి వెళ్ళవచ్చు కదా?" అని అడిగింది. రాజు ఉత్సాహంగా "నిజంగా వెళదామా, బామ్మా?" అని అడిగాడు. "దానిదేముంది, వెళ్ళవచ్చు!" అన్నాడు తాతయ్య. "నదిలో పడవ షికారు రాజుకి హుషారు కలిగిస్తుంది. ఏం రాజూ, నీకది ఇష్టంగానే ఉంటుందా?" అని ప్రశ్నించాడు తాతయ్య.

"అద్భుతంగా ఉంటుందనిపిస్తోంది!" అన్నాడు రాజు.







ఆ సాయంత్రం రాజు, తాతయ్య, బామ్మ నది దగ్గరికి వెళ్ళారు. రాజుకి ఎంతో ఇష్టమైన చిరుతిళ్ళు పెట్టిన పిక్నిక్ బుట్టను పటుకొని బామ్మ నడుస్తోంది. వీళ్ళు ముగ్గురూ నది ఒడ్డున ఉన్న మామిడి చెట్లకింద కూర్చుని, చుట్టూ ఆటలాడుకుంటున్న పిల్లల్ని చూస్తూ ఫలహారం చేసి, టీ తాగారు. నదిలో సాయంత్రంపూట సరదాగా ఈత కొడుతున్న వ్యక్తులు కనిపిస్తున్నారు. వాళ్ళలో కొందరు పెద్దవాళ్ళు ఉన్నారు. వీళ్ళు పిల్లలకు ఈత కొట్టడం కూడా నేర్పుతున్నారు.



ఆ పిల్లలందరూ తమ వీపులకి పొడుగ్గా, తెల్లగా ఉన్న వేటినో కట్టుకుని ఈదుతున్నారు. వాటిని చూసి ఆశ్చర్యపడిన రాజు “తాతయ్యా, వాళ్ళ వీపుల మీద ఉన్నవి ఏమిటి?” అని అడిగాడు.

తాతయ్య “అవి, సొరకాయలురా,” అని ఇలా వివరించాడు: “సొరకాయ లోపల ఉన్న గుజ్జంతా తీసేసి, ఎండపెడతారు. పూర్తిగా ఎండిపోయాక, అది నీటిమీద తేలుతుంది. దాన్ని నీ వీపుకు కట్టుకుంటే అప్పుడు నువ్వు కూడా నీళ్ళలో తేలతావు! అప్పుడు మునిగి పోతానన్న భయం లేకుండా, ఈతకొట్టడం నేర్చుకోగలుగుతావు.”





"ఇదేదో తమాషాగా ఉంది, తాతయ్యా. అలాంటి సొరకాయతో నేను కూడా ఈదడం నేర్చుకోగలనంటావా? నాకు నిజంగానే ఈత నేర్చుకోవాలని ఉంది!" అన్నాడు రాజు.






"నీకు ఎందుకు రాదు? నువ్వు రేపే మొదలుపెట్టవచ్చు," అన్నాడు తాతయ్య.

"నిజంగానా! తప్పకుండా నేర్చుకుంటాను!" సంతోషంగా అన్నాడు రాజు.

వేసవి సెలవులు పూర్తయ్యేలోపు తాను ఈతలో ఛాంపియన్ అవుతాడేమో!



వాళ్ళ పిక్నిక్ పూర్తయ్యాక తాతయ్యా, బామ్మా, రాజూ నది ఒడ్డున నడిచి పడవల రేవును చేరుకున్నారు. ఆ రేవులో షికారుకి తీసుకెళ్ళే కొన్ని పడవలు లంగరువేసి ఉన్నాయి.

పడవలు నడిపే వాళ్ళను చూపించి, “ఇరుగో వీళ్ళు పడవలు నడిపి, నదిలో షికారుకి తీసుకెళతారు,” అని చెప్పాడు తాతయ్య.






పడవలు నడిపేవాళ్ళలో ఒకరితో తాతయ్య మాట్లాడాడు. రాజూ వాళ్ళని తన పడవ మీద షికారు తీసుకెళ్ళేందుకు అతను ఒప్పుకున్నాడు. ఆ పడవ నీళ్ళలో అటూ, ఇటూ ఊగుతోంది. పడవలోకి ఎక్కటానికి రాజుకి కొంచెం భయం వేసింది. తాతయ్య అతడి చెయ్యి గట్టిగా పట్టుకుని పడవలో అడుగు పెట్టేందుకు తోడ్పడ్డాడు. పడవ ముందుకు కదిలాక రాజు భయాలు తొలగిపోయి, పడవ ప్రయాణం హుషారు కలిగించింది.





నది ప్రశాంతంగా, మెల్లగా ప్రవహిస్తోంది. పడవ రెండు పక్కలనూ నీరు తాకుతోంది. పడవ నడిపే సరంగు రెండు చేతులతో జోరుగా తెడ్లు వేస్తూ పాడుతున్నాడు.

చిన్న చిన్న చేపలు నీటిలోంచి పైకెగురుతూ తిరిగి నీళ్ళలోకి దూకుతున్నాయి. మనోల్లాసం కలిగించే సాయంకాలపు పిల్లగాలి నీటినీ, పచ్చికనీ ఊపుతోంది. చల్లటి నదీ జలంలో తన చేతుల్ని ఊపుతూ రాజు పారవశ్యం చెందుతున్నాడు.








రాజు ఆలోచనలకి అడ్డు తగులుతూ, "పడవ షికారు నీకు నచ్చిందా?" అంటూ తాతయ్య ప్రశ్నించాడు.

రాజు చిరునవ్వు నవ్వుతూ "చాలా నచ్చింది తాతయ్యా," అన్నాడు.

"నువ్వు పట్టణం తిరిగి వెళ్ళాక, నీ పడవ షికారు గురించి నీ స్నేహితులకి చెప్పడం మరచిపోకు, కన్నా!" అంది బామ్మ.

"నేను మరచిపోను, బామ్మా. నేను చాలా అదృష్టవంతుడినని వాళ్ళంతా ఒప్పుకుంటారు," అన్నాడు రాజు.





ఈ బొమ్మకి మీకు ఇష్టమైన రంగులు వేయండి.



ఈ బొమ్మకి మీకు ఇష్టమైన రంగులు వేయండి.





నా పేరు అంకిత్ సోన్‌కర్. నేను 7వ తరగతి చదువుతున్నాను. చట్టం అందరికీ సమానమే కాబట్టి పెద్దయిన తరవాత లాయర్ని అవుతాను. డిస్కో డాన్సింగ్ అన్నా, క్రికెట్ అన్నా నేను ముందుంటాను.

మీరు ఈ పుస్తకం కొన్నందుకు సంతోషంగా ఉంది. దీనివల్ల నా స్నేహితులకు, నాకు మా గ్రంథాలయంలో మరిన్ని పుస్తకాలు చదవటానికి దొరుకుతాయి.

జయశ్రీ దేశ్‌పాండే కన్నడలో చిన్న కథలు, వ్యాసాలు, హాస్యం, నవలలు అనేకం రాశారు. ఆమె గత 15 సంవత్సరాలుగా రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తున్నారు. కన్నడలోని అన్ని ప్రముఖ పత్రికలు, ప్రచురణసంస్థలు ఆమె కథలను ప్రచురించాయి. జయశ్రీ అమెరికా, యూరపులలో విస్తృతంగా పర్యటించారు, యాత్రా రచనలు చెయ్యటమంటే ఆమెకి ఎంతో ఇష్టం. యాత్రలు, ఫోటోగ్రఫి, పుస్తకాలు చదవటం ఆమెకి ఇష్టమైన వ్యాపకాలు.

మోనప్ప పెయింటర్, తరువాత గ్రాఫిక్ ఆర్ట్స్‌లో అభిరుచి పెంచుకున్నాడు. కన్నడలోని ప్రముఖ ప్రచురణసంస్థలు, మణిపాల్ పబ్లికేషన్స్ ప్రింటర్స్ ఇండియా వంటి వాటిలో పని చేశాడు. రెండు దశాబ్దాల పాటు కళాకారుడిగా ఉద్యోగం చేసిన తరువాత స్వచ్ఛంద పదవీ విరమణతీసుకున్నాడు. బెంగుళూరు శివారులో తన సొంత స్టూడియో ఆరంభించాడు. మీడియా సంస్థలకు, పుస్తక ప్రచురణపరిశ్రమకు అతడు ప్రస్తుతం బొమ్మలు వేస్తున్నాడు.

గ్రామంలోని తాతయ్య, బామ్మల దగ్గరికి వెళ్ళడం అంటే రాజుకి ఎంతో ఇష్టం. ఈసారి తాతయ్య, బామ్మలు అతనికి ఒక ప్రత్యేకమైన బహుమతి ఇచ్చారు. ఒక సాయంత్రం వాళ్ళు నదీ తీరానికి వెళ్ళినప్పుడు, తాతయ్య పడవ షికారు వెళదాం అన్నాడు. మీరు కూడా అతడితో చేరవచ్చుకదా?

ఈ సిరీస్‌లో ఇతర పుస్తకాలు:

- కుందేలు, తాబేలు (మళ్ళీ!)
- కోయిల పాట
- పండూ పిచిక
- నురగ పాలు
- రేడియో, తాతయ్య చేప
- దానిమ్మ రుచి
- ఏడు రంగుల చేప
- దానశీలి కాకి
- కూరగాయలు బడికి వచ్చిన రోజు

మా పుస్తకాలు ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, పంజాబీ, ఉర్దూ, ఒడిస్సా భాషలలో దొరుకుతాయి.

మా ఇతర ప్రచురణల కోసం చూడండి **www.prathambooks.org**

**PRATHAM BOOKS**

ప్రథమ్ బుక్స్ లాభాల కోసం నడిచే సంస్థ కాదు

భారతీయ భాషలలో పిల్లలకు నాణ్యమైన పుస్తకాలను, తక్కువ ధరలకు అందచేయటం దీని ఉద్దేశం.

Age Group: 7-10 years
Padava Shikaru (Telugu)
MRP: Rs. 20.00

ISBN 81-8263-728-7
9 788182 637283